తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
16 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 307
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## ఎర్రకోటపై మార్మోగిన
# వందేమాతరం

- స్వాతంత్ర్య వేడుకల్లో చారిత్రక ఘట్టం
- తొలిసారి పూర్తి గీతం ఆలాపన
- జాతీయ గేయానికి పెరిగిన గౌరవం
- ప్రత్యేక ఆకర్షణగా పూలవర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 15 : భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చరిత్రలో నిలిచిపోయే అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలో తొలిసారిగా ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన అధికారిక స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వినిపించగా, అనంతరం జాతీయ గీతం 'జనగణమన' ఆలపించారు. జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తైన ఏడాదిలో ఈ ఘట్టం చోటుచేసుకోవడం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. ఎర్రకోట బురుజులపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం 1721 ఫీల్డ్ బ్యాటరీ ఆధ్వర్యంలో స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌తో 21 గన్ సెల్యూట్‌లు నిర్వహించారు. ఆ తర్వాత ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వాయించింది. స్వాతంత్ర్యం అనంతరం అధికారిక వేడుకల్లో ఎర్రకోటపై వందేమాతరం గీతం పూర్తిస్థాయిలో వినిపించడం ఇదే తొలిసారి కావడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

వందేమాతరం గీతం ఆలాపన జరుగుతున్న సమయంలో భారత వైమానిక దళానికి చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు ఎర్రకోటపై పూలవర్షం కురిపించాయి. ఒక హెలికాప్టర్‌పై త్రివర్ణ పతాకం ఉండగా, మరో హెలికాప్టర్‌పై 'వందేమాతరం' అని రాసిన ప్రత్యేక పతాకం ఎగరడం అందరినీ ఆకట్టుకుంది. ఈ దృశ్యం వేడుకలకు



# అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి

- పరేడ్ గ్రౌండ్స్‌లో సైనిక స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన ముఖ్యమంత్రి
- దేశ రక్షణలో వీర సైనికుల సేవలు చిరస్మరణీయం
- త్యాగస్ఫూర్తి ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అమరవీరుల స్మరణ

హైదరాబాద్, ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఉన్న సైనిక స్మారక స్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల సేవలను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛాలు సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశభక్తి భావాలు ప్రతిధ్వనించాయి. దేశ సార్వభౌమత్వాన్ని

➤ మిగతా 2వ పేజిలో..



# యువత నిర్మాణాత్మక దిశగా ముందుకు సాగాలి

- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు
- కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ
- బాధ్యతాయుతమైన యువతే దేశ బలం అని వ్యాఖ్య
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు వెల్లడి

కాకినాడ, ఆగస్టు 15 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ భవిష్యత్తు, యువత బాధ్యతలు,

➤ మిగతా 2వ పేజిలో..



# డిజిటల్ ప్రపంచంలో మానవ సంబంధాలు

- సాంకేతికతతో పెరిగిన అనుసంధానం
- తగ్గుతున్న ప్రత్యక్ష సంభాషణలు
- సంబంధాలపై సామాజిక మాధ్యమాల ప్రభావం
- సాంకేతికతకు మానవత్వం జోడించాల్సిన అవసరం

➤ 2వ పేజిలో..



## అమరావతిలో తొలిసారి
# స్వాతంత్ర్య వేడుకలు

- రాయపూడి పరేడ్ మైదానంలో వైభవం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- ఆకట్టుకున్న మార్చ్‌పాస్ట్ శకటాలు
- స్వర్ణాంధ్ర లక్ష్యంపై పిలుపు

అమరావతి, ఆగస్టు 15 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తొలిసారిగా నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. రాయపూడి పరేడ్

➤ మిగతా 2వ పేజిలో..



# విద్యార్థులే వికసిత్ భారత్ భవిష్యత్

- ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సందేశం
- విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం
- దేశాభివృద్ధికి సేవాభావం అవసరమని పిలుపు

➤ 2వ పేజిలో..

# దేశ అభివృద్ధిపై కేటీఆర్ విమర్శలు

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నేతలు
- గ్రామీణ సమస్యలను ప్రస్తావించిన కేటీఆర్
- తెలంగాణ పాలనపై ప్రశంసలు
- పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు పిలుపు

➤ 2వ పేజిలో..

# తెలంగాణ పునర్నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



- గోల్కొండలో జాతీయ పతాకావిష్కరణ
- ప్రజా పాలన విజయాలను వివరించిన ముఖ్యమంత్రి
- సంక్షేమం అభివృద్ధితో ముందుకు తెలంగాణ
- భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన దిశ

హైదరాబాద్, ఆగస్టు 15 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గత రెండున్నరేళ్ల ప్రజా పాలనలో తెలంగాణ పునర్నిర్మాణా నికి బలమైన పునాదులు వేశామని, భవిష్యత్ తెలంగాణ నిర్మాణాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ విజయాల్లో ప్రజలు, ఉద్యోగులు, అధికారులు భాగస్వాములని చెబుతూ రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం కీలకమన్నారు. గత 32 నెలల కాలంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పెట్టుబడుల ఆకర్షణ వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం 2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది దేశ సగటు కంటే దాదాపు 91 శాతం అధికమని వెల్లడించారు. భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి "తెలంగాణ రైజింగ్-2047" అనే బృహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతికత, నైపుణ్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసినట్లు పేర్కొన్నారు.

రైతు సంక్షేమం ప్రభుత్వ

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ పునర్నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



ప్రధాన ప్రాధాన్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయ మైన వాటాను సాధించేందుకు రాజీపడబోమని స్పష్టం చేశారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సామాజిక భద్రతా పింఛన్లు వంటి కార్యక్రమాల ద్వారా కోట్లాది మందికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

విద్య, ఉపాధి, వైద్య రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలను కూడా ముఖ్యమంత్రి వివరించారు. గత 32 నెలల్లో ప్రభుత్వ శాఖల్లో 72 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని తెలిపారు. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, డీఎస్సీ నియామకాలను విజయవంతంగా పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందించినట్లు చెప్పారు. గోషామహల్‌లో రెండువేల పడకల నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పలు కొత్త వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, పారా మెడికల్ సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్, ఆహార కల్తీ నియంత్రణ కోసం ప్రత్యేకంగా "టీజీ సేఫ్" వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడుతోందని, అందుకే ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయని, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12 లక్షలకు పైగా పెరిగాయని వెల్లడించారు. హైదరాబాద్‌లో 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, కొత్త పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు హైదరాబాద్ రూపురేఖలను మార్చబోతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలను సమాంతరంగా సాధిస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో స్పష్టం చేశారు.

## విద్యార్థులే వికసిత్ భారత్ భవిష్యత్

న్యూఢిల్లీ, ఆగస్టు 15 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శనివారం ఉపరాష్ట్రపతి భవన్‌లో విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. న్యూఢిల్లీకి చెందిన కే.ఆర్. మంగళం వరల్డ్ స్కూల్, ఘాజియాబాద్‌కు చెందిన ప్రెసిడియం స్కూల్ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించబోయేది యువతేనని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలని ఉపరాష్ట్రపతి సూచించారు. జిజ్ఞాసను పెంపొందించుకోవాలని, పెద్ద లక్ష్యాలతో కలలు కనాలని, జీవితంలో వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా వ్యక్తిగతంగా, దేశ పరంగా అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.పాఠ్యాంశాల అధ్యయనానికే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సహపాఠ్య కార్యకలాపాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి విద్యతో పాటు క్రీడలు, కళలు కూడా ఎంతో అవసరమని చెప్పారు. ఈ రంగాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని ఉపరాష్ట్రపతి తెలిపారు. జ్ఞానం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి విలువలను అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చని చెప్పారు. విద్యార్థులు తమ ప్రతిభను దేశ ప్రయోజనాల కోసం వినియోగించే దిశగా ఆలోచించాలని సూచించారు.సేవాభావం ప్రతి యువకుడిలో ఉండాల్సిన ముఖ్యమైన లక్షణమని ఆయన పేర్కొన్నారు. సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా దేశ ప్రగతికి తోడ్పడవచ్చన్నారు. వ్యక్తిగత విజయాలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి సందర్భాలు దేశ చరిత్రను గుర్తు చేస్తాయని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల నుంచి స్ఫూర్తి పొందాలని ఉపరాష్ట్రపతి అన్నారు. భవిష్యత్ భారత నిర్మాణంలో విద్యార్థులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించి దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపరాష్ట్రపతితో ముచ్చటించి పలు అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## దేశ అభివృద్ధిపై కేటీఆర్ విమర్శలు




హైదరాబాద్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ దేశ అభివృద్ధి, తెలంగాణ రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణపై తన అభిప్రాయాలను వెల్లడించారు. స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తయినా దేశం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికీ రోడ్లు, విద్యుత్, తాగునీరు, విద్యా సౌకర్యాలు పూర్తిగా అందని గ్రామాలు ఉండటం బాధాకరమన్నారు. సాగునీటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దేశంలో లభ్యమవుతున్న నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు.ప్రపంచ దేశాల అభివృద్ధిని ప్రస్తావిస్తూ చైనా నాలుగు దశాబ్దాల్లో సాధించిన పురోగతిని ఉదాహరణగా చూపారు. భారతదేశానికి చైనా కంటే ఎక్కువ వనరులు ఉన్నప్పటికీ వాటి వినియోగంలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలంటే సమర్థవంతమైన పరిపాలన అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ అంశంపై మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యమానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తే ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిపై ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టమైన దృష్టి లేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారని అన్నారు.విద్యుత్ సరఫరా, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వస్తున్న విమర్శలను ఖండిస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలోనే కొనసాగుతుందని చెప్పారు.

# అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి

కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సరిహద్దుల్లో దేశ భద్రత కోసం అహర్నిశలు కష్టపడే జవాన్ల సేవలు ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. వారి అంకితభావం, దేశభక్తి భావన భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అమరవీరుల త్యాగస్ఫూర్తి ప్రతి పౌరుడిలో దేశభక్తిని పెంపొందిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. స్వేచ్ఛగా జీవించే అవకాశం కల్పించిన వీరుల త్యాగాలను గుర్తుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేయడం ద్వారా వారి సేవలను గౌరవించగలమని చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా దేశం కోసం పోరాడిన మహనీయులను, సైనికులను స్మరించుకునే సందర్భమని ముఖ్యమంత్రి అన్నారు. స్వాతంత్ర్యం వెనుక ఉన్న త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి భావనతో ముందుకు సాగాలని సూచించారు. సైనిక స్మారక స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో అమరవీరుల కుటుంబాల సేవలను కూడా గుర్తు చేసుకున్నారు. దేశ రక్షణలో సైనికులతో పాటు వారి కుటుంబాలు కూడా గొప్ప త్యాగాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. సైనికుల సేవలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి "జై హింద్" నినాదంతో అమరవీరులకు మరొకసారి వందనం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి వీర సైనికుడి స్ఫూర్తి భారతదేశాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ అమరవీరులకు నివాళులు అర్పించడం ద్వారా దేశం వారి త్యాగాలను స్మరించుకుందని తెలిపారు.

## యువత నిర్మాణాత్మక దిశగా ముందుకు సాగాలి

రాష్ట్ర అభివృద్ధిపై కీలక సందేశాన్ని అందించారు. యువత కేవలం దేశ భవిష్యత్తు మాత్రమే కాకుండా ప్రస్తుత బలం కూడా అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రశ్నించే స్వభావం ఉండాలని, అయితే నిజానిజాలు తెలుసుకుని ప్రశ్నించాలని సూచించారు. మార్పు కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఆ పోరాటం విధ్వంసం వైపు కాకుండా నిర్మాణాత్మక దిశగా సాగాలని అన్నారు. డబ్బుకు ఓటును అమ్ముకోవద్దని, తప్పుడు సమాచారానికి ఆలోచనలను తాకట్టు పెట్టవద్దని, ద్వేషానికి భవిష్యత్తును అప్పగించవద్దని యువతకు పిలుపునిచ్చారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి సమాచారం నిజం కాదని, ఏ విషయాన్నైనా నమ్మే ముందు పరిశీలించాలని సూచించారు. ఆలోచించే, ప్రశ్నించే, సమస్యలకు పరిష్కారాలు చూపే బాధ్యతాయుతమైన యువతే బలమైన ప్రజాస్వామ్యానికి అవసరమని స్పష్టం చేశారు. భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువత మాత్రమే కాకుండా అవకాశాలను సృష్టించే యువత అవసరమని పవన్ కళ్యాణ్ అన్నారు. దేశాన్ని విమర్శించడమే కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడే తరం ముందుకు రావాలని సూచించారు. ప్రతిభ, కృషి, నిజాయితీతో దేశ భవిష్యత్తును మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అడవితల్లి బాట కింద రూ.2,078 కోట్లతో గిరిజన రహదారుల నిర్మాణం, రూ.8 వేల కోట్లతో మెగా వాటర్ గ్రిడ్, రూ.9,355 కోట్లతో గ్రామాలకు తాగునీటి సరఫరా, రైతు సంక్షేమం, అటవీ పరిరక్షణ, అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తి వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలో సుమారు రూ.1,000 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమం ద్వారా ప్రజలకు నేడు భరోసా కల్పిస్తున్నామని, అభివృద్ధి ద్వారా రేపటి అవకాశాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. భారత భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, తమ ఆలోచనలు, ప్రతిభ, కృషితో దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# ఎర్రకోటపై మార్మోగిన వందేమాతరం

మరింత వైభవాన్ని తీసుకువచ్చింది. దేశభక్తి ఉప్పొంగేలా చేసిన ఈ కార్యక్రమం అక్కడి ప్రజలను విశేషంగా ఆకర్షించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోటపై వందేమాతరం గీతాన్ని వినిపించడం ఇదే తొలిసారి" అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గీతం పోషించిన పాత్రను గుర్తు చేశారు. స్వదేశీ ఉద్యమం నుంచి స్వాతంత్ర్య పోరాటం వరకు ఈ గీతం కోట్లాది భారతీయుల్లో దేశభక్తిని రగిలించిందని వివరించారు. దేశ ఐక్యత, జాతీయ చైతన్యానికి ఈ గేయం ప్రతీకగా నిలిచిందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ గేయానికి చట్టపరమైన రక్షణ కల్పించడం కూడా ఈ పరిణామానికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. 'జాతీయ గౌరవ అవమానాల నివారణ (సవరణ) బిల్లు–2026'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత వందేమాతరానికి ప్రత్యేక చట్టబద్ధ రక్షణ లభించింది. ఈ చట్టం ప్రకారం వందేమాతరం గీతాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా అవమానించడం శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతుంది. జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు రాష్ట్రపతి జాతినుద్దేశించి చేసిన ప్రసంగానికి ముందు, తర్వాత కూడా వందేమాతరం పూర్తి గీతాన్ని ప్రసారం చేయడం విశేషంగా నిలిచింది. స్వదేశీ ఉద్యమ సమయంలో ఈ గీతం ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించిందని రాష్ట్రపతి గుర్తు చేశారు. కొత్త చట్టం అమలులోకి రావడంతో జాతీయ గేయానికి జాతీయ గీతంతో సమానమైన గౌరవం, రక్షణ లభించినట్లు భావిస్తున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చోటుచేసుకున్న ఈ చారిత్రక ఘట్టం భారత స్వాతంత్ర్య చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోనుంది.

## అమరావతిలో తొలిసారి స్వాతంత్ర్య వేడుకలు

మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజధాని ప్రాంతంలో జరిగిన ఈ వేడుకలు దేశభక్తి, అభివృద్ధి సంకల్పం, ప్రజా భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచాయి. అమరావతి రాష్ట్ర పరిపాలనా కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇక్కడ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ పతాకావిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి పోలీసు దళాలు, ఎన్సీసీ క్యాడెట్లు, వివిధ భద్రతా బలగాలు నిర్వహించిన మార్చ్‌పాస్ట్‌ను పరిశీలించారు. క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావాన్ని ప్రతిబింబించేలా జరిగిన ఈ ప్రదర్శనలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా ఎన్సీసీ క్యాడెట్లు ప్రదర్శించిన విన్యాసాలు ప్రశంసలు అందుకున్నాయి. రాష్ట్ర భద్రత, ప్రజా రక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న పోలీసు శాఖ పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు. బలగాల సమన్వయం, శిక్షణా నైపుణ్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, సాంకేతిక రంగం, మహిళా సాధికారత, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రతిబింబించేలా శకటాలను తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలను ప్రజలకు తెలియజేసే విధంగా ఈ ప్రదర్శనలు సాగాయి. అమరావతి నిర్మాణం, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆసక్తిని కలిగించాయి. శకటాల ద్వారా ప్రభుత్వ శాఖలు తమ పనితీరు, విజయాలను ప్రజలకు వివరిం చాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వేచ్ఛ కోసం ప్రాణాలను అర్పించిన సమరయోధుల సేవలను ఎన్నటికీ మరువరాదని అన్నారు. స్వాతంత్ర్యం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి బాధ్యతగా మారాలని పేర్కొన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

# డిజిటల్ ప్రపంచంలో మానవ సంబంధాలు

డెస్క్, ఆగస్టు 15 ప్రపంచం వేగంగా డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న కొద్దీ మానవ జీవితంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు ఉత్తరాలు, ప్రత్యక్ష భేటీలు, కుటుంబ సమావేశాలు, స్నేహితుల కలయికలు సంబంధాలకు ప్రధాన ఆధారాలుగా ఉండేవి. ఇప్పుడు మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, తక్షణ సందేశ సేవలు, వీడియో కాల్స్ మానవ సంబంధాల రూపురేఖలను పూర్తిగా మార్చేశాయి. దూరాలను తగ్గించి ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చిన సాంకేతికత మనుషుల మధ్య అనుసంధానాన్ని పెంచినప్పటికీ, అదే సమయంలో కొన్ని కొత్త సవాళ్లను కూడా తీసుకువచ్చింది. డిజిటల్ సాంకేతికత వల్ల ప్రపంచంలోని ఏ మూలలో ఉన్న వారితోనైనా క్షణాల్లో మాట్లాడే అవకాశం ఏర్పడింది. విదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు వీడియో కాల్స్ ద్వారా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించగలుగుతున్నారు. అత్యవసర సమాచారం క్షణాల్లో చేరుతోంది. ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, వైద్యం వంటి అనేక రంగాల్లో డిజిటల్ మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మార్పులు మానవ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చాయనే విషయం వాస్తవం.అయితే సాంకేతికత అందించిన ఈ సౌలభ్యం కొంతమేర ప్రత్యక్ష సంబంధాలను దూరం చేస్తోందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒకే ఇంట్లో నివసిస్తున్న కుటుంబ సభ్యులు కూడా గంటల తరబడి తమ తమ మొబైల్ ఫోన్లలో నిమగ్నమై ఉండటం సాధారణంగా మారింది. కలిసి కూర్చొని మాట్లాడుకునే సమయం తగ్గిపోతోంది. కుటుంబ సభ్యుల మధ్య భావోద్వేగ బంధాలు బలహీనపడే పరిస్థితులు కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి. మానవ సంబంధాల్లో అవసరమైన ఆప్యాయత, అనురాగం, పరస్పర అవగాహన వంటి విలువలు క్రమంగా తగ్గిపోతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సామాజిక మాధ్యమాలు సంబంధాల నిర్మాణంలో కొత్త అవకాశాలను అందించినప్పటికీ, వాటి ప్రభావం ఎల్లప్పుడూ సానుకూలంగానే ఉండడం లేదు. వేలాది మంది మిత్రులు ఉన్నప్పటికీ నిజ జీవితంలో ఒంటరితనాన్ని అనుభవించే వారి సంఖ్య పెరుగుతోంది. ఆన్‌లైన్ పరిచయాలు పెరుగుతున్న కొద్దీ ప్రత్యక్ష స్నేహాలు తగ్గుతున్నాయని సామాజిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వ్యక్తులు తమ భావోద్వేగాలను పంచుకోవడానికి కంటే ప్రదర్శించడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.

డిజిటల్ ప్రపంచంలో సమాచార ప్రవాహం వేగంగా ఉండటం మరో ముఖ్యమైన అంశం. ఒక వార్త, ఒక సందేశం, ఒక ఫోటో లేదా వీడియో క్షణాల్లో లక్షల మందిని చేరుతోంది. ఇది సమాజానికి ఎన్నో ప్రయోజనాలను అందించినప్పటికీ, తప్పుడు సమాచారం వ్యాప్తి చెందే ప్రమాదాన్ని కూడా పెంచింది. అసత్య ప్రచారాలు, వదంతులు, ద్వేషపూరిత సందేశాలు కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత సంబంధాలకే కాకుండా సామాజిక సామరస్యానికీ హాని కలిగిస్తున్నాయి. అందువల్ల డిజిటల్ మాధ్యమాల వినియోగంలో బాధ్యతాయుతమైన వైఖరి అవసరం. యువతలో డిజిటల్ పరికరాల వినియోగం గణనీయంగా పెరిగింది. విద్య, ఉపాధి, వినోదం, సమాచార అవసరాల కోసం ఇవి ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, అధిక వినియోగం మానవ సంబంధాలపై ప్రభావం చూపుతోంది. ప్రత్యక్ష సంభాషణల కంటే సందేశాలకే ప్రాధాన్యం పెరగడం వల్ల భావ వ్యక్తీకరణలో మార్పులు కనిపిస్తున్నాయి. వ్యక్తిగత అనుభవాలను పంచుకోవడం కంటే వాటిని చిత్రాలు, వీడియోల రూపంలో ప్రదర్శించడం ఎక్కువవుతోంది. ఈ పరిస్థితి సంబంధాల లోతును ప్రభావితం చేసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉద్యోగ రంగంలో కూడా డిజిటల్ విప్లవం గణనీయమైన మార్పులను తీసుకొచ్చింది. ఇంటి నుంచే పనిచేసే విధానం విస్తరించడం వల్ల ప్రయాణ సమయం తగ్గి సౌలభ్యం పెరిగింది. అయితే కార్యాలయ వాతావరణంలో సహోద్యోగులతో ఏర్పడే అనుబంధాలు, ప్రత్యక్ష చర్చలు, బృంద భావన కొంత మేర తగ్గుతున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి. మానవ సంబంధాలు కేవలం సమాచార మార్పిడి మాత్రమే కాకుండా భావోద్వేగ అనుసంధానానికి కూడా సంబంధించినవని ఈ పరిస్థితి గుర్తు చేస్తోంది. సాంకేతికతను పూర్తిగా తప్పుపట్టడం కూడా సరైన దృక్పథం కాదు. డిజిటల్ మాధ్యమాలు అనేక కుటుంబాలను కలిపి ఉంచుతున్నాయి. అత్యవసర సమయాల్లో సహాయం అందించడంలో, జ్ఞానాన్ని పంచడంలో, సామాజిక కార్యక్రమాలను నిర్వహించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. సమస్య సాంకేతికతలో కాదు, దాని వినియోగ విధానంలోనే ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సాంకేతికతను మానవ విలువలతో సమతుల్యం చేయడం అవసరం.

ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడేందుకు, స్నేహితులతో కలుసుకునేందుకు, సమాజంతో మమేకం కావడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించడం అవసరంగా మారింది. పిల్లలకు డిజిటల్ పరికరాల వినియోగంతో పాటు మానవ సంబంధాల విలువను కూడా బోధించాలి. పరస్పర గౌరవం, అనురాగం, ఆప్యాయత వంటి విలువలు బలపడినప్పుడే సాంకేతిక అభివృద్ధి నిజమైన ప్రయోజనాన్ని అందిస్తుంది. డిజిటల్ ప్రపంచం మానవ జీవితానికి ఎన్నో అవకాశాలను తెరిచింది. అయితే ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూనే మానవ సంబంధాల సారాన్ని కాపాడుకోవడం కాలానుగుణ అవసరంగా మారింది. సాంకేతికత మనుషులను కలిపే సాధనంగా ఉండాలి గానీ, వారిని దూరం చేసే కారణంగా మారకూడదు. డిజిటల్ పురోగతికి మానవత్వం జత కలిసినప్పుడే సమాజం సమతుల్య అభివృద్ధి దిశగా ముందుకు సాగగలదు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 16 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో హట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ జీవులం
- టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు బావితరాలకు మార్గదర్శకమని అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి,ఉపాధ్యక్షులు పానకాలరావు,రేపాక యాదగిరి, మూల జీవన్ రెడ్డి, నాయకులు తిరుపతిరావు,ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పులి శ్రీను, రోసి రెడ్డి, నాగ శేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా,కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి,మంద వెంకటేశ్వర్లు,లింగయ్య, పెంటి వెంకటేశ్వర్లు,రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, రాంబాబు, సాంబశివరావు, రమేష్,బోడ పట్ల సతీష్, బిక్షం,పాషా,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 15 తరంగాలు** వలిగొండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మరియు వివిధ యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో 80 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో దశరథ, ఎంపీడీవో కార్యాలయంలో జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, పి ఎసి ఎస్ కార్యాలయంలో చైర్మన్ గరిసె రవి,వివిధ గ్రామాల్లో వచ్చిన సంఘాల నాయకులు మరియు ఆయా గ్రామాల సర్పంచులు త్రివర్ణ ప్రతాకాన్ని ఎగరవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల త్యాగాల ఫలితం ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నామని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్ నాయకులు పాశం సత్తిరెడ్డి,తుమ్మల శ్రీనివాస్,,సాయిని యాదగిరి,బత్తిని లింగయ్య,కాసుల వెంకన్న,ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు,యువజన సంఘాల నాయకులు,యువకులు, కార్యకర్తలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్వర్తి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 15 తరంగాలు** వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కల్కూరి రాములు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాల త్యాగం ఫలితంగా మనకు వచ్చిన స్వతంత్రాన్ని భావి భారత పౌరులు అమరులు తాగాలని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిట్టల కుమార్,బూడిద స్వామి, నాయకులు చెవ్వ వెంకటేశం,నానమల ఉప్పలయ్య,కాసుల పెద్దలు,బూడిద పాపయ్య,గట్టు పాపయ్య,కడవెరీ యాదగిరి,మల్లశీ నరేష్, కల్కూరి శ్రీను,చెవ్వ రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నల్గొండ రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలి

- పజల ప్రాణాలంటే ఎమ్మెల్యే కు,అధికారులకు లెక్క లేదా
- ఇంకెంత మంది చనిపోతే స్పందిస్తారు సమాధానం చెప్పండి
- సిపిఎం మండల కార్యదర్శి
- సిర్పంగి స్వామి డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 15 తరంగాలు భువనగిరి నల్గొండ రహదారిపై అక్కంపల్లి నుండి టేకులసోమారం వరకు గుంతల మయమైన బీటీ రోడ్డు పై చనిపోతున్న ప్రజల ప్రాణాలంటే భువనగిరి ఎమ్మెల్యే, అధికారులకు లెక్క లేదా? ఇంకెంత మంది చనిపోతే స్పందిస్తారు సమాధానం చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం టేకుల సోమారం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో వలిగొండ భునగిరి రోడ్డుకు ఏర్పడిన గుంతలను పూడ్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ భువనగిరి-నల్గొండ ప్రధాన రహదారి పై మండల పరిధిలోని అక్కంపల్లి నుండి మాందాపురం ఏదుళ్ళగూడెం స్టేజీల మీదుగా టేకుల సోమారం గ్రామం వరకు అనేక చోట్ల పెద్ద ఎత్తున గుంతలు పడి అనేక మంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు కారులలో, ఆటోల్లో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవలీ కాలంలో టేకుల సోమారం గ్రామంలో ఇద్దరు యాక్సిడెంట్ కు గురై మరణించారని అదేవిధంగా ఆటో మరియు ద్విచక్ర వాహనలకు చెందిన ప్రయాణికులు ఈ గుంతలో పడి కాళ్లు చేతులు విరిగిపోయాయని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు గుంతల మయమైన రోడ్డు మరమ్మత్తులు చేసే విషయంలో ఎమ్మెల్యే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ప్రాణాలు అంటే లెక్క చేయడం ఇంకెంత మంది చనిపోతే స్పందిస్తారో సమాధానం చెప్పాలని, ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించని పక్షంలో ఎత్తున రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించి రోడ్డును దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ,మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,దుబ్బ లింగం,సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య,పలుసం లింగం,చేగురి నగేష్, భూమి బాల శంకర్,రేపాక ముత్యాలు, గుమ్మడి యాదిరెడ్డి,వేముల లక్ష్మయ్య,ఉంద్రాటి పాపయ్య,దేశపాక రవి,వట్టిపల్లి చంద్రయ్య,మైసొల్ల నరేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 15 తరంగాలు తరంగాలు** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మువెన్నల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి మిఠాయి పంపిణీ చేసి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం జరిగింది.

## భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 15,(తరంగాలు):** శ్రావణమాస ప్రారంభోత్సవం సందర్భంగాజఫర్ గడ్ వేల్పుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసంపోటెత్తిన భక్తులకు జఫర్ గడ్ మండల ఆర్యవైశ్య అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దయాకర్ ప్రారంభించారు. జీప్రతి ఏటా శ్రావణమాసంలో జఫర్ గడ్ వేల్పుగొండ గుట్టపై సతీసమేతంగా నెరసిన శ్రీ లక్ష్మీనారసింహస్వామివారిని దర్శించుకోవడం పరిపాటి. శనివారం సెలవు దినం కావడంతో ప్రారంభం రోజునే పెద్ద ఎత్తున భక్తులు రావడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా ఆర్యవైశ్యులుభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండడంపై ఎంపీడీఓ దయాకర్ హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తో పాటు సర్పంచ్ మోహన్ రావు, మంచాల ఎల్లయ్య, అన్నెబోయిన బిక్షపతి ,అన్నదాన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి,పాలకుర్తి రాజన్న, రేవూరి శ్రీనివాస్ ,బోనగిరి నాగరాజు, గందె మురళీ,బెలిదె హరిశంకర్ ,బెలిదె సీతారామయ్య, అంచూరి సురేష్ ,పల్లా సుధాకర్ శ్రీధర్ ,బెలిదె చందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు
- వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ హెడ్ ఆఫీసులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ హెడ్ ఆఫీస్, కాశిబుగ్గలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్‌రావు మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఆనాటి దేశభక్తులు తమ ధన, మాన, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనమంతా స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందేలా ప్రతి భారతీయుడు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య విలువలను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ తోట జగన్నాథం, డైరెక్టర్లు పొన్నం హరినాథ్, నీలం మల్లేశం, మంద స్వప్న శ్రీనివాస్, ఎండి పాషా, పత్తి క్రిష్ణ, సాదుల సృజన్, బ్యాంకు సీఈఓ సత్యనారాయణరావు, అన్ని శాఖల మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 15,(తరంగాలు):** మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ జూనియర్ సివిల్ జడ్జి ఘన్‌పూర్ (స్టేషన్) , బార్ అసోసియేషన్ ఘన్‌పూర్ (స్టేషన్) ఆధ్వర్యంలో జఫర్‌గడ్ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎస్. శివలీల , జూనియర్ సివిల్ జడ్జి ఌ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్, విద్యార్థులకు స్టూడెంట్ రైట్స్ అండ్ డ్యూటీస్ , భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, విద్య హక్కు, బాలల రక్షణ చట్టాలు, సైబర్ భద్రత మరియు చట్టాల పట్ల అవగాహనపై వివరించారు. అలాగే ఉచిత న్యాయ సహాయం,న్యాయ సేవల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. స్టేషన్ ఘనపూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కనకం రమేష్ చట్టాల పైన అవగాహన ఉండడం వల్ల విద్యార్థులు దేశంలో అత్యున్నతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారు అని అన్నారు విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు తమ విధులను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి, క్రమశిక్షణ కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఘన్‌పూర్ (స్టేషన్) , న్యాయవాదులు, మునిగాల రవీందర్, అమరాజు శ్రీనివాస్, గుర్రపు బాబు, ఎస్ కె శర్మ కుమారి, తాటికాయల ప్రవీణ్, విజయభాస్కర్, తాడూరి వనిత, రేవతి, ప్రేమ్ కుమార్, శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ సార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జఫర్గడ్ పోలీసులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
# తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం, 16 ఆగస్టు , 2026
GENERAL NEWS
04

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖమ్మం ఫెరడే గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బట్టి



- **2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **ఖమ్మం జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు రూ.57.05 కోట్ల సబ్సిడీతో 18,69,122 గ్యాస్ సిలిండర్లు**
- **మొదటి విడత 16,243 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు 10,396 ఇళ్లు పూర్తి -- రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం**
- **మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో రూ.326.73 కోట్ల ఆదా -- 6.14 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు**
- **2,49,454 కుటుంబాలకు రూ.257.22 కోట్ల సబ్సిడీతో గృహజ్యోతి ఉచిత విద్యుత్**
- **5 నియోజకవర్గాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలు**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తరలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత:

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత

అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.
అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025--26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు.
జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.
ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,098 ఎకరాల్లో కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు రూ.29.37 కోట్ల రాయితీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం క్రింద 3,082 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రూ.7.37 కోట్ల రాయితీ అందించామని తెలిపారు.

## విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం:

సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66 వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో 5వ స్థానంలో ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నా మని చెప్పారు. వైరా నియోజక వర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజక వర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు.మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## వైద్య రంగంలో ఆధునిక సదుపాయాల కల్పన:

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనాన్ని పూర్తి చేశామని చెప్పారు. సి టి స్కాన్, 2డి ఎకో, అల్ట్రాసౌండ్, 20 వెంటిలేటర్లు, క్యాథ్ ల్యాబ్,తదితర ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైరాలో రూ.37.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, కూసుమంచిలో రూ.45.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.26 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.సాగునీటి ప్రాజెక్టులతో కొత్త ఆయకట్టు:
సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పాలేరు లింక్ కాలువతో 1,38,790 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించ నున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.
మున్నేరు--పాలేరు లింక్ కాలువను రూ.107.65 కోట్లతో నిర్మిస్తున్నామని, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రూ.630.30 కోట్లతో చేపట్టామని చెప్పారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు అదనపు నీరు అందించే పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.
18-ఎల్ 8.69 కిలోమీటర్ల కాలువ ద్వారా 7,115 ఎకరాల కొత్త ఆయకట్టు, 1,18,933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నామని తెలిపారు.

## పునరుత్పాదక ఇంధనానికి ప్రోత్సాహం:

బోనకల్ మండలంలోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువు మాదారం, రఘునాధపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాల్లో మోడల్ సోలార్ గ్రామాల అభివృద్ధికి రూ.16.04 కోట్లతో పనులు చేపట్టామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లాలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం 128 విద్యుత్ సబ్ స్టేషన్లు పనిచేస్తుండగా, అదనంగా 38 నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయగా, 9 సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఖమ్మం నగరంలో మొట్టమొదటి ఇన్‌డోర్ సబ్‌స్టేషన్‌ను రూ.6.50 కోట్లతో మంజూరు చేశామని తెలిపారు.రాజులపాలెంలో 1 మెగావాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభించగా, మరో ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. 27 మోడల్ సోలార్ గ్రామాల్లో రూఫ్‌టాప్ సోలార్, సౌర పంపుసెట్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. పిఎం కుసుమ్ క్రింద 1,795 మెగావాట్ల సామర్థ్యానికి ఒప్పందాలు పూర్తయ్యాయని, 379 ప్రభుత్వ పాఠశాలల్లో 1,768 కిలోవాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారతకు భారీగా ఆర్థిక సహాయం:ఇందిరా మహిళా డెయిరీ పైలట్ ప్రాజెక్టు క్రింద మధిర నియోజకవర్గంలోని 5 మండలాల్లో తొలి దశలో రూ.2 కోట్ల వ్యయంతో 125 యూనిట్లకు రెండు పాడి గేదెల చొప్పున మంజూరు చేశామని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం 3,239 మహిళా సంఘాలకు రూ.330.69 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, 409 సంఘాలకు రూ.12.05 కోట్ల స్త్రీనిధి రుణాలు, 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీలేని రుణాలు, 3,609 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు రూ.66.67 కోట్ల రుణాలు అందించామని తెలిపారు.
మెప్మా ద్వారా ఏప్రిల్ నుండి ఆగస్టు 2026 వరకు 495 మహిళా సంఘాలకు రూ.71.54 కోట్ల బ్యాంకు రుణాలు, ఇందిర మహిళా శక్తి క్రింద 209 వ్యక్తిగత యూనిట్లకు రూ.7.70 కోట్లు, 14 గ్రూపులకు రూ.1.66 కోట్ల రుణాలు అందించామని చెప్పారు.

## సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా

రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీని ప్రారంభిస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు 18,69,122 గ్యాస్ సిలిండర్లను రూ.57.05 కోట్ల సబ్సిడీ భరిస్తూ రూ.500కే పంపిణీ చేశామని తెలిపారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 6,14,48,166 మంది ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.326.73 కోట్లను ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇట్టి మొత్తం ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 2,49,454 కుటుంబాలకు రూ.257.22 కోట్ల సబ్సిడీ భరిస్తూ ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.
జిల్లాలో 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు 4,301 మంది కార్మికులకు వివిధ సంక్షేమ పథకాల క్రింద రూ.19.83 కోట్ల ఆర్థిక సహాయం అందించామని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల సాకారం



ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు తొలి విడతలో 16,243 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 10,396 ఇళ్ల నిర్మాణం పూర్తైందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులకు రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. రెండో విడతలో 7,800 కొత్త ఇళ్లు, 2,600 పైకప్పు మార్పిడి గృహాలు కలిపి మొత్తం 10,400 గృహాలు అందించనున్నట్లు తెలిపారు.గ్రామీణ ఉపాధి, త్రాగునీటికి ప్రాధాన్యత
వీబీజీ--రామ్‌జీ పథకం క్రింద 1.26 లక్షల కుటుంబాలకు 31.53 లక్షల పనిదినాలు కల్పించి రూ.92.32 కోట్ల వేతనాలు చెల్లించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.
జిల్లాలోని 915 గ్రామాల్లో 1,408 ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ల ద్వారా 24.88 లక్షలకు పైగా గృహాలకు నల్లా కనెక్షన్లతో త్రాగునీరు అందిస్తున్నామని చెప్పారు. అదనంగా 7,889 చేతిపంపులు, 1,307 ాబొ పథకాలు, 292 సింగిల్ ఫేజ్ మోటార్లు, 271 మంచి నీటి బావుల ద్వారా త్రాగునీటి సరఫరా కొనసాగుతోందని తెలిపారు. 96 సంవత్సరాల తర్వాత భూముల రీ-సర్వే
తెలంగాణలో భూముల సరిహద్దుల వల్ల ఏర్పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా దాదాపు 96 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం రీ-సర్వే ప్రక్రియ చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తిరుమలాయ పాలెం మండలం కాకరవాయిలో 3,791.38 ఎకరాలు, సత్తుపల్లి మండలం బేతుపల్లిలో 11,782.09 ఎకరాలు, కూసుమంచి మండలం భాగవత్‌వీడులో 1,258.17 ఎకరాల్లో రీ-సర్వే కొనసాగుతోందని చెప్పారు. జిల్లాలోని 70 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రూ.201.76 కోట్ల అంచనా వ్యయంతో 4,678 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయగా 3,550 పనులు పూర్తి చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ఖమ్మం ఆర్‌అండ్‌బీ సర్కిల్ పరిధిలో 2,245.68 కిలోమీటర్ల రహదారులతో పాటు రూ.3,169.39 కోట్ల అంచనా వ్యయంతో 179 అభివృద్ధి పనులు మంజూరు కాగా, 68 పనులు పురోగతిలో, 13 పనులు పూర్తయ్యాయని చెప్పారు. హ్యామ్ క్రింద రూ.1,227.13 కోట్లతో 37 రహదారి పనులు, రూ.180 కోట్లతో మున్నేరు తీగల వంతెన, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ.1,583 కోట్లతో కోదాడ-- ఖమ్మం ఎన్హెచ్-365ాూ నాలుగు వరుసల రహదారి నిర్మాణం 100 శాతం పూర్తయిందని, ఖమ్మం--దేవరపల్లి ఎన్ హెచ్-365 బిజిలో ప్యాకేజీ--1 పనులు 99 శాతం, ప్యాకేజీ--2, 3 పనులు 100 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రూ.678 కోట్లతో వరంగల్--ఖమ్మం ఎన్హెచ్-163జి నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ
టీజీ ఐపాస్ ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.577.74 కోట్ల పెట్టుబడితో 1,836 మందికి ఉపాధి కల్పించే 153 పరిశ్రమలకు సంబంధించిన 319 అనుమతుల దరఖాస్తులు అందగా, 240 అనుమతులను సకాలంలో మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల ద్వారా 211 పరిశ్రమలకు రూ.18.02 కోట్ల పెట్టుబడి రాయితీలు అందించామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద 155 స్వయం ఉపాధి యూనిట్లకు రూ.5.50 కోట్ల సబ్సిడీ మంజూరు చేసి 575 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు.
క్రీడా రంగంలో ఖమ్మం క్రీడాకారుల ప్రతిభ
2025--26లో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24, రాష్ట్ర స్థాయిలో 314 పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సీఎం కప్--2026లో జిల్లా నుంచి 510 మంది రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని 72 పతకాలు సాధించారని చెప్పారు.ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం ముగింపు దశకు చేరుకుందని, మధిర మినీ స్టేడియం అభివృద్ధికి రూ.5.50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు.పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
ఖమ్మం ఖిల్లాకు రూ.15 కోట్లతో రోప్‌వే, పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి పాలేరు సరస్సుకు రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువుకు రూ.6 కోట్లు, మామునూరు పేట చెరువుకు రూ.9 కోట్లు మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.మధిర నియోజకవర్గంలోని చింతకాని లేక్, మాటూరు, చిరుమర్రి, ముత్తారం, కలకోట ట్యాంక్‌బండ్ లు, బయ్యారం లేక్ అభివృద్ధికి రూ.30.60 కోట్లు మంజూరు చేసి పనులు దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు.ఖమ్మం నగరంతో పాటు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి
అమృత్ పథకం క్రింద ఖమ్మం నగరంలో రూ.229.08 కోట్లతో త్రాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి 75,318 గృహాలకు నల్లా కనెక్షన్లు, 25 నీటి నిల్వ ట్యాంకుల ద్వారా సురక్షిత త్రాగునీరు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 2024లో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.15 కోట్లతో పనులు చేపట్టి 60 శాతానికి పైగా పూర్తి చేశామని చెప్పారు. రహదారులు, డ్రైన్లు, పార్కులు, పారిశుధ్యం తదితర అభివృద్ధి పనులకు రూ.75 కోట్లు, త్రాగునీటి మౌలిక సదుపాయాలకు రూ.11 కోట్లు, ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ.1.84 కోట్లు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు.
మధిరలో టియుఎఫ్ఐడిసి ద్వారా రూ.128 కోట్లతో భూగర్భ మురుగు కాలువల వ్యవస్థ, 4 ఎస్టీపీ లు, 102 కిలోమీటర్ల సీవర్ లైన్ల నిర్మాణం చేపట్టగా ఇప్పటికే 60.40 కిలోమీటర్ల పైప్‌లైన్, 2,245 మ్యాన్‌హోల్స్, 777 ఇన్‌స్పెక్షన్ ఛాంబర్లు పూర్తయ్యాయని చెప్పారు. అమృత్--2.0 క్రింద మధిరలో రూ.17.09 కోట్లతో మంచినీటి పథకం, రూ.15 కోట్ల నగరాభివృద్ధి పనులు 88 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఎస్డిఎఫ్ క్రింద రూ.140 కోట్లతో ప్రధాన వర్షపు నీటి కాలువలు, వైరా నదికి రిటైనింగ్ వాల్ నిర్మిస్తూ వరద ముంపుకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. వైరా మున్సిపాలిటీలో అమృత్--2.0 క్రింద రూ.26.87 కోట్లతో త్రాగునీటి పథకం, రూ.6 కోట్లతో ప్రధాన వర్షపు నీటి కాలువ,రహదారి అభివృద్ధి, రూ.4.75 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. వైరా పట్టణంలో రూ.7.40 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.46.42 కోట్లతో వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కల్లూరు మున్సిపాలిటీలో నగరాభివృద్ధి పథకం క్రింద రూ.15 కోట్లతో 34 పనులు చేపట్టగా, రూ.1.50 కోట్లతో 4 పనులు పూర్తయ్యాయని, రూ.13.50 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.సత్తుపల్లి మున్సిపాలిటీలో నగరాభివృద్ధికి రూ.15 కోట్లతో 34 పనులు చేపట్టగా, 10 పనులు పూర్తయ్యాయని చెప్పారు. టియుఎఫ్ఐడిసి
క్రింద రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు, అమృత్--2.0 క్రింద రూ.19.20 కోట్లతో మంచినీటి పథకంలో 24 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అనంతరం ఫ్రీడమ్ ఫైటర్స్ వేపల వెంకట సుబ్బారావు, గాదె సుగుణ రావు, పుచ్చకాయల రామయ్య, ఎస్.కె. జాన్ మహ్మద్, పంతంగి రాజేశ్వరి, మేడిపల్లి భవానీదేవి, ఆళ్ళ సీతారామయ్య, కె. స్వరాజ్యం, మందపల్లి శశిరేఖమ్మలను ఉప ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అభినవ రుద్ర స్కూల్,కెపిఎం స్కూల్,ఏజిహెచ్ఎస్, గొల్లగూడెం, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆసక్తిగా తిలకించి వారి ప్రతిభను అభినందించారు.
ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన:
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాలను ఏర్పాటు చేశాయి. హౌసింగ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, డిఆర్డిఏ., రవాణా శాఖ, అటవీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలను పరిశీలించి సంబంధిత అధికారులను అభినందించారు.అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, పోలీసు,స్వాతంత్ర్య సమర యోధులు, వారి కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న దూడాల కుటుంబాన్ని పరామర్శించిన ఈగ దామోదర్



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు :** 9వ డివిజన్‌కు చెందిన దోపతి అశోక్ తాత దోపతి చిన్న దూడాలు మృతి చెందాడు.ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈగ దామోదర్ వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఈగ దామోదర్ మాట్లాడుతూ.. చిన్న దూడాల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంచాల రామకృష్ణ, భూక్య బాబులాల్, మొహమ్మద్ సోహెల్, ఐత సుధాకర్, కొండేటి మహేందర్, తుమ్మల రవీందర్, తోటకూరి కార్తీక్, ల్యాబ్ కృష్ణ, మారుమూల యాకోబు, కొండేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీఓ వెంకట రమణ



**వర్ధన్నపేట ప్రతినిధి , ఆగస్టు 15, తరంగాలు :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం వర్ధన్నపేటలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి. వెంకట రమణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సారంగపాణి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కమ్మం కృష్ణ, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ, సిలువేరు కుమారస్వామి, తిరుపెల్లి వాణి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం నేలకొండపల్లి మండలం, నేలకొండపల్లిలో న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కల్వరి పిలుపు ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ జేమ్స్ దగ్గర స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ పండుగ ఘనంగా జరిగింది. ఈ పతాక ఆవిష్కరణకు నేలకొండపల్లి సర్పంచ్ మాలోత్ కళావతి , ఉప సర్పంచ్ మల్యాల రాధాకృష్ణ, వార్డు మెంబర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ రాధాకృష్ణ మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చి మనకి 80 సంవత్సరాలయింది బ్రిటిష్ పరిపాలన కింద ఉన్న మనల్ని విడిపించి స్వాతంత్రం తెచ్చిన స్వాతంత్ర సమరయోధుల కు అభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్లు పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎలియాజర్, సెక్రటరీ పాస్టర్ సతీష్ కుమార్, ట్రెజరర్ పాస్టర్ ఏజీ రత్నం, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ప్రశాంత్ కుమార్, సహాయ సెక్రటరీ పాస్టర్ ఆదాం, ఈసీ మెంబర్లు పాస్టర్ మోషే, పాస్టర్ పాల్ వెంకన్న, పాస్టర్ సుదర్శన్, పాస్టర్ జయరాజ్, పాస్టర్ భాస్కర్, పాస్టర్ యెహోషువ తదితర సేవకులు పాల్గొన్నారు.

## వెలువర్తిలో మహా రక్తదాన శిబిరం

- హాజరైన సీఐ,ఎంపీడీవో, ఎస్సై



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 15 తరంగాలు** వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం మహా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట సీఐ రవి,స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ గ్రామంలో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యూత్ అసోసియేషన్ సభ్యులకు అదేవిధంగా రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడే 32 మంది రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సమాజానికి అవసరమయ్యే ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ వచ్చే తరం యువతకు ఆదర్శప్రాయంగా ఉండాలని అభినందించారు.ఈ రక్తదాన శిబిరాన్ని యాదాద్రి తలసేమియా బ్లడ్ సెంటర్ భువనగిరి, యశోద హాస్పిటల్ మలక్ పేట్ డాక్టర్లచే హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గౌరవాధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లం నరేష్, దాసబోయిన వెంకట్, బూడిద రాజు, ఉపాధ్యక్షులు వేముల మణికాంత్,ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కూచిమల్ల నాగేష్, కార్యదర్శి మల్లం మహేష్, మల్లం భాను,బుడిగె బాలకృష్ణ,ఇంజమూరి శేఖర్,కూచిమల్ల శ్రీకాంత్, ఎడవల్లి విజయ్, కూచిమల్ల నాగేంద్ర, కోశాధికారి మల్లం సాయి, సంస్కృతి కార్యదర్శి మల్లం వెంకటేశం,బూడిద కిషన్,కూచిమల్ల కుమార్, సహాయకార్యదర్శి కలుకూరి మహేష్, సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్,ఉప సర్పంచ్ బూడిద నాగరాజు,వార్డు మెంబర్లు,సెక్రటరీ జి. గిరిబాబు,మాజీ యూత్ అధ్యక్షులు ఎడవల్లి నరసింహ,బైరు సైదులు, తుమ్మల వెంకటరెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల,కలుకూరి రాములు,కాసుల పెద్దలు, చెవ్వ వెంకటేశం,గుండు శేఖర్,కలుకూరి లక్ష్మణ్, ఎల్లయ్య,బూడిద బిక్షం, మల్లం హరిప్రసాద్, ఎడవల్లి జయప్రకాష్, శామల కొండల్ రెడ్డి, చెవ్వ మధు,చెముడాల మల్లేష్,బూడిద రాజు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాగాయత్ పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని అలీనా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 15 తరంగాలు**

భువనగిరి పట్టణంలోని బాగాయత్ పాఠశాలలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి పడి మృతి చెందిన విద్యార్థిని అలీనా కుటుంబాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా అలీనా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలీనా కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.1 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందించారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి–రవికుమార్,గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి,మున్సిపల్ వైస్ చైర్మన్,స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం: 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమం ప్రారంభంలో ఉద్యోగులందరూ ముక్తకంఠంతో జాతీయ గేయం వందేమాతరం ఆలపించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా,ఉద్యోగులందరూ జనగణమన జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. దీంతో యూనియన్ కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో, జాతీయ స్ఫూర్తితో మార్మోగింది

### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి:గుంటుపల్లి శ్రీనివాసం

ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి, దేశభక్తి నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ 80 వసంతాల కాలం లో భారతదేశం అనేక రంగాల్లో విశేషమైన ప్రగతిని సాధించిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో, దేశ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన

ప్రజలకు చేరేలా అంకితభావంతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో

ప్రజలకు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం,ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. 80 ఏళ్ల చరిత్ర కలిగిన టీఎన్జీవోస్ సంఘంలో సభ్యులుగా ఉండటం మనందరి అదృష్టమని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా త్వరలోనే డీఏ, పీఆర్సీ సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు ప్రజా సంక్షేమం కోసం టీఎన్జీవోస్




యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

### ప్రజాసేవే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత: కొణిదెన శ్రీనివాస్

టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీ కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, నేడు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించుకోవాలని అన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సమసమాజ నిర్మాణం, సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతాయుత వైఖరిని పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగుల సమస్యలను కూడా ఐక్యంగా పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

### దేశభక్తి స్ఫూర్తితో సాగిన వేడుకలు

జాతీయ పతాకావిష్కరణ అనంతరం యూనియన్ నాయకులు, ఉద్యోగులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, యర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, బెజ్జంకి ప్రభాకర చారి, అస్లాం, కోటపాటి రుక్మారావు, బిట్ట ప్రవీణ్, రాధిక రెడ్డి, విజయ, కోమలి, సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, పెద్ద పుల్లయ్యా, దిలీప్, శంకర్ వెంకట్ రెడ్డి, స్టాలిన్, రమేష్, బి.కిషోర్ చందు, కృష్ణ, దేవేందర్, టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరమ్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, యూనియన్ బాధ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాలల హక్కుల కోసం సమరశంఖం 17న ఖమ్మంలో 'మాలల మహాగర్జన'

**రోస్టర్ పాయింట్లు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు న్యాయం చేయాలి**

ఖమ్మం, టౌన్ తరంగాలు న్యూస్ ఆగస్టు 15:
ఎస్సీ వర్గీకరణలో భాగంగా అమలు చేస్తున్న రోస్టర్ పాయింట్ల విధానాన్ని రద్దు చేయాలని, మాలలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ వద్ద 'మాలల మహాగర్జన' నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఖమ్మంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు గుంతేటి వీరభద్రం, పల్లా రాజశేఖర్, లింగాల రవికుమార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం వల్ల మాలలకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర నష్టం జరుగుతోందని ఆరోపించారు. ముఖ్యంగా రోస్టర్ పాయింట్ల విధానం మాలల ప్రాతినిధ్యాన్ని దెబ్బతీస్తోందని, ఈ విధానాన్ని తక్షణమే పునఃసమీక్షించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మాల, మాదిగ ఉపకులాల మధ్య వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ఎంపిరికల్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా, పారదర్శకంగా సమగ్ర సర్వే



నిర్వహించాలని వారు కోరారు. కేవలం అంచనాలు, రాజకీయ నిర్ణయాల ఆధారంగా కాకుండా ప్రతి ఉపకులానికి విద్య, ఉద్యోగాలు, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఉన్న ప్రాతినిధ్యంపై వాస్తవ గణాంకాలను సేకరించి, ఆ డేటా ఆధారంగా మాత్రమే న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం వెంటనే సరిదిద్దకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఖమ్మంలో జరిగే మాలల మహాగర్జనకు మాలలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వరద నరసింహారావు, దామల్ల సత్యం, తోగరు భాస్కర్, పోతురాజు బాల, నారుమల్ల వెంకన్న, బింద రమేష్, కొట్టే నాగేంద్రబాబు, చింతపల్లి వెంకన్న, కొప్పల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

• ఎంపిడివో -అద్వైత



**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:15(తరంగాలు)** ఖానాపురం మండల పరిషత్ కార్యాలయం లో ఆగస్టు 17వ తేదీ సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ వి. అద్వైత తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించ నున్న ప్రజావాణి కార్యక్రమానికి 23 శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించి, సాధ్య మైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాళన్నారు. ప్రజలు తమ సమస్యలను జిల్లా స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా, మండల స్థాయిలోనే పరిష్కరించు కునేలా ప్రజావాణి కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సూచించారు. మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ కోరారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వి. అద్వైత తెలిపారు.

## ఉత్తమ ఏఈఓగా కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణాధికారి జానీబాబ



**పాలేరు ఆర్సీ, ఆగస్టు 15(తరంగాలు)**
కూసుమంచి మండలంలో రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆధునిక సాగు విధానాలు, ఎరువులు, విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ విశేష సేవలు అందించిన కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ఎం.డి. జానీబాబకు అరుదైన గౌరవం దక్కింది. ఉత్తమ వ్యవసాయ విస్తరణాధికారిగా ఎంపికైన జానీబాబకు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకున్నారు. రైతులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించేలా ప్రోత్సహించడం, ప్రభుత్వ వ్యవసాయ పథకాలను రైతులకు చేరువ చేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ సత్కారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జానీ బాబు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ఉత్తమ ఏఈఓగా ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. భవిష్యత్తులోనూ రైతుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. జానీబాబకు లభించిన ఈ గౌరవంపై కూసుమంచి మండలానికి చెందిన రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఇల్లందు 22వ వార్డ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 15, (తరంగాలు):** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్న సందర్భంగా ఇల్లందు పట్టణంలోని 22వ వార్డ్ వినోబాబా కాలనీలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభ వంగా జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. మనమందరం కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఐక మత్యంగా జీవించాలి, పెద్దలను గౌర విస్తూ, చిన్న పిల్లలను ప్రోత్సహిస్తూ మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతిని నిలబెట్టాలని తెలిపారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 22 వ వార్డులో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తా మని తెలిపారు. ఈ విషయం లో శాసన సభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండ్యాల రాజు పూర్తి సహ కారం అందిస్తున్నారని, వారి మార్గదర్శకంలో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిద్దుతా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు నా యకులు ఆలేటి కిరణ్, నాయనీ కృష్ణ, చిన్ని, కోలా పూరీ ఝాన్సీ, దొరపల్లి మమత, అంగన్వాడి టీచర్లు ఆలేటి సంధ్య, మిట్ట గడుపుల యాకమ్మ, అజ్మీర సక్కుబాయి తో పాటు స్థానికులు, మహి ళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన -సిపిఎం పార్టీ శ్రేణులు



**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 15, (తరంగాలు) :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఏలూరి భవన్ నందు 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక సిఐటియు బిల్డింగ్ అడ్డాపై బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి కటకం రాజయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భం గా జరిగిన సభలలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ, 300 సంవత్సరాల బ్రిటిష్ వారు వ్యాపారం పేరుతో భారతదేశం లోకి వలస వచ్చి దేశాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని భారతీయు లతో వెట్టి చాకిరీ చేయించుకు ని విధానానికి నిరసనగా అనేక మంది దేశభక్తి గల జాతీయ వా దులు కమ్యూనిస్టులు కుల మ తాలకు అతీతంగా కొమరం భీ మ్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సుఖదేవ్ రాజ్ గురు, సుభాష్ చంద్రబోస్, ఆజాద్ చంద్రశేఖర్ లాంటి అనేకమంది ప్రాణ త్యాగం చేశారని వారి త్యాగాల ఫలి తంగా భారతదేశంలో 80 ఏళ్ల క్రితం స్వాతంత్ర్యం సిద్ధించిం దని, నేడు స్వాతంత్రం ప్రజా స్వామ్యం లౌకికవాదం ల రక్షణ కోసం కదంతొక్కవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారం లో ఉన్న కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవా ద,కార్పొరేట్ శక్తులకు తలొగ్గి కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికు లకు తీరని నష్టం చేస్తున్నారని అన్నారు. నూతన విద్యుత్ చట్టం తెచ్చి రైతులకు నష్టం చేస్తున్నారని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసి విబీజీ రామ్జీ చట్టం తెచ్చి వ్యవసాయ కూలీలకు తీరని అన్యాయం చేస్తున్నారని దానికి వ్యతి రేకంగా కార్మికులు ,కర్షకులు ఐక్య పోరాటాలు నిర్వహించా ల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, కొడెం బోస్, సర్వన్ కుమార్ పాసి, అబ్బాస్, మహమూద్,రామ్ లక్ష్మణ్ పాసి, వీరభద్రం మమత, సలీమా,వీరయ్య,మీనాక్షి,స్వరూప, నస్రీన్,భద్రు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ పంచాయితీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

• జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ పాయం స్వాతి



**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 15,(తరంగాలు) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని బాలాజీ నగర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకు న్నారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయితీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, అలాగే ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలు పునిచ్చారు . ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి కల్తి రాజు,ఉప సర్పంచ్ ఎల్. ఈశ్వరమ్మ, వార్డ్ నెంబర్స్ పొడుగు విజయ, జి.కవిత, తాటి. శైలజ, వంశీ ప్రియ, ఎం.అఖిల్, భూక్య కోటేశ్వ రరావు, వేముల వెంకట్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి భావనతో స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి

•బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు** :దేశభక్తి భావనతో స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారంలోని వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు . ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలనలో భారతదేశం ఎదుర్కొన్న అణచివేతను, దేశ స్వాతంత్ర్యం కోసం అమరులు చేసిన త్యాగాలను దేశ ప్రజలు ఎప్పటికీ మరువరాదన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారం పేరుతో భారతదేశంలోకి ప్రవేశించి, క్రమంగా దేశ రాజకీయాలపై ఆధిపత్యం సాధించిందని పేర్కొన్నారు. బ్రిటిష్ వారి 'విభజించి పాలించు' విధానాన్ని ఎదుర్కొంటూ దేశ ప్రజలు కుల, మత భేదాలకు అతీతంగా ఐక్యంగా పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం జమ్మూ కాశ్మీర్, జూనాగఢ్, హైదరాబాద్ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ సమైక్యత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు.
స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశాభివృద్ధిలో గత



ప్రభుత్వాల పాత్రను సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు. భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, త్రిలోక్‌తో పాటు జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసముద్రం కాంగ్రెస్ శ్రేణుల్లో "నూతన ఉత్సాహం"

- కేసముద్రం మండల పార్టీ అధ్యక్షుడిగా సమ్మయ్య గౌడ్ నియామకంతో కాంగ్రెస్‌లో పెరిగిన జోష్
- సమ్మయ్య గౌడ్ ను సన్మానించిన ముఖ్య నాయకులు
- కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి
- ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు** : కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియామకం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఆయనకు ఉన్న ప్రజాసేవ అనుభవం, పార్టీ పట్ల నిబద్ధతతో మండలంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావం నాయకులు, కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియమితులైన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. సమ్మయ్య గౌడ్‌కు ఉన్న ప్రజాసేవ అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఉపయోగించుకోవాలని అన్నారు. సీనియర్ నాయకుల సూచనలు, అనుభవాలను తీసుకుంటూ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని, తనకు అప్పగించిన మండల అధ్యక్ష బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

### సమ్మయ్య గౌడ్ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయాలి

సమ్మయ్య గౌడ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్య నాయకులు అన్నారు. ఆయనకు ఉన్న ప్రజాసేవ అనుభవాన్ని పార్టీకి మరింతగా ఉపయోగించుకుని మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేస్తూ పార్టీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సునీత వెంకన్న నాయక్, వైస్ చైర్మన్ అల్లం రామ నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సునీత--దుర్గేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ సర్పంచ్ బండారి దయాకర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హోలం కృష్ణుడు, వసంతరావు, పోలపాక నాగరాజు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, రఫీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తాం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు** : అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పేదల ముఖంలో చిరునవ్వులు పూయిస్తోందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక పోరాటానిచ్చిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.తాజాగా శనివారం నుంచే లబ్ధిదారులకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ శ్రీకారం చుట్టడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు.పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి,నాయకులు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు :15( తరంగాలు)**
భారతదేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని ఖానాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో, కాలేజీలో, పోలీస్ స్టేషన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి అద్వైత, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నంగునూరి రమేష్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జి. రామ్మోహన్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంపీడీవో అద్వైత, చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు తూడి ప్రభావతి, ప్రాథమిక సహకార సంఘం లో చైర్మన్ వల్లె శ్రీను జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది,చైతన్య మండల సమాఖ్య కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో వాహన తనిఖీలు 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 15 తరంగాలు**
వలిగొండ మండల కేంద్రంలో శనివారం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా హెల్మెట్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనానికి ఇన్సూరెన్స్, నంబర్ ప్లేట్ ఉండేలా చూసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి

- గ్రామ పంచాయతీ వద్ద జెండా ఆవిష్కరణ



**జఫర్గఢ్ ప్రతినిధి, ఆగస్టు 15,(తరంగాలు)**:మండలం లోని తమ్మడపల్లి జి గ్రామ పంచాయితీ ఆవరణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కెర గంగరాజు , వార్డు మెంబర్లు, గ్రామ యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో సైకిళ్ల పంపిణీ అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలో చేరిన 8 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ లిఅన్నం బ్రహ్మారెడ్డి ఆ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారిలో ఒక్కొక్కరికి ఒక సైకిల్‌ను ఉచితంగా అందజేశారు. రాబోయే రోజుల్లో కూడా మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని ఈ సందర్భంగా వారు కోరారు.అలాగే యూత్ పిల్లలకు క్రికెట్ కిట్ ఇవ్వడం జరిగింది.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**రాయపర్తి, ఆగస్టు 15,తరంగాలు** : రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి,ప్రోత్సాహక బహుమతులు అందజేశారు .ఈ సందర్భంగా ప్రథమ ర్యాంక్ సాధించిన పట్టపురం రచనకు రూ.3,016 నగదు, షీల్డ్‌తో పాటు శాలువాతో సత్కరించారు. ద్వితీయ ర్యాంక్ సాధించిన అన్నబోయిన సుహితకు రూ.2,016 నగదు, షీల్డ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో మరింత ఉన్నతంగా రాణించేందుకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ చిర్ర వేణు, ప్రధానోపాధ్యాయురాలు ఏ. ఉమాదేవి, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, వార్డు సభ్యులు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:15(తరంగాలు )**
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించి,జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# జాతీయ జెండా ఎగర వేసిన ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

- వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర్య



దినోత్సవ వేడుకలు

వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పంచాయతీ పరిధిలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి, మువ్వన్నెల జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రాజు, సూపర్‌వైజర్ భూక్యా వెంకన్న, డైరెక్టర్లు ఎం.డి. ఖాజామియా, బండి సంపత్ గౌడ్, ఎం.డి. మొహమ్మద్, కర్ర మాలతి రెడ్డి, బచ్చు గంగాధర్ రావు, నూనావత్ కిషన్ నాయక్, ఖాటాబోయిన సంపత్, ఎద్దు శ్రీనివాస్, అల్లా కొమురయ్య, మల్యాల దేవేందర్, పబ్బాతి సంపత్, పుల్లూరి దామోదర్తో పాటు మార్కెట్ సిబ్బంది, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు

# 9 భద్రతా ఫీచర్‌లతో స్మార్ట్ రేషన్ కార్డులు

- ముఖ్యమంత్రి నుండి సాధారణ పౌరుడి వరకు సన్న బియ్యమే తింటున్నారు.
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.

**నల్గొండ- ఆగస్టు15, తరంగాలు :** రాబోయే రోజుల్లో పేద వారికి మరిన్ని సంక్షేమ పథకాలు-స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

రాబోయే కాలంలో పేదవారికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నీలగిరి మహిళా సమాఖ్య పెట్రోల్ బంకు ను ప్రారంభించడం జరిగిందని,సూపర్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, అలాగే గొల్లగూడలో 552 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసి పేదవారిచే గృహప్రవేశం చేపయించి సొంత ఇంటి కల నెరవేర్చడం జరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవారికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంతోపాటు,కొత్త సభ్యులను రేషన్ కార్డులలో చేర్చామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డిలో ప్రారంభమైన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3.40 కోట్లమందికి ప్రతి ఒక్కరికి కేజీ 50 రూపాయలు పైగా విలువ చేసే నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి సాధారణ పౌరుడి వరకు సన్న బియ్యం తింటున్నారని, రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతర



ప్రక్రియ అని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే విచారణ చేసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో నూతనంగా 81279 రేషన్ కార్డులు ఇవ్వడం ద్వారా 2,38,171 మందికి లబ్ది చేకూరిందని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవారికి అవసరమైన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్ రైతు భరోసా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు 12 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకోవడం జరిగిందని,నల్లగొండ జిల్లాలో మొదటి సంవత్సరం నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, రెండవ విడత 2500 చొప్పున ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంకా కావాలంటే ఎన్నైనా మంజూరు చేయించి నల్గొండ జిల్లాను గుడిసెలు లేని జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తానని ,అలాగే జిల్లాలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించేలా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం ప్రతి ఒక్కరూ తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ రేషన్ కార్డులు తయారు చేసేందుకు వీలు లేకుండా 9 రకాల భద్రత ఫీచర్స్ తో స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించడం జరిగిందని, జిల్లాలో 1051 రేషన్ దుకాణాల ద్వారా 5.41 రేషన్ కార్డు ల లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని జులై,ఆగస్టు,సెప్టెంబర్ మూడు మాసాలకు సంబంధించి బియ్యం పంపిణీ చేసామని వివరించారు.

అనంతరం మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల చేతులమీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి శంకర్ నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ అశోక్ రెడ్డి డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డిఎం రాంపతి నాయక్, చౌకధర దుకాణాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

జారీ చేసిన వారు, సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.

# ఉత్తమ పోలీస్ అధికారిగా వర్ధన్నపేట ఎస్ఐ సాయిబాబు

- విధి నిర్వహణలో ప్రతిభ.. ఎస్సై సాయిబాబుకు ఘన సత్కారం
- ప్రజలకు మెరుగైన సేవలందించినందుకు ప్రశంస
- కలెక్టర్,డీసీపీ,ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి, పోలీస్ శాఖకు విశిష్ట సేవలు అందించిన వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిబాబును ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందజేశారు.జనగామ డీసీపీ పరిధిలో విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, ప్రజలకు అందించిన సేవలను గుర్తిస్తూ ఎస్ఐ సాయిబాబును ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా సాయిబాబు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు ఎస్ఐ సాయిబాబును అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఐ సాయిబాబుకు అభినందనలు తెలిపారు.

# వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్ఐ సాయిబాబు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ సాయిబాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశభక్తి, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మేరుగు రాజు, పోలీస్ సిబ్బంది దామోదర్, రంజిత్, అజేయ్, కరుణాకర్, సాగర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


# సీఎం సహాయ నిధి పేద ప్రజల ఆరోగ్య ప్రదాయిని

- అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ చీటూరి రాజు



**వర్ధన్నపేట ప్రతినిధి,ఆగస్టు 15, తరంగాలు :** సీఎం సహాయ నిధి పేద ప్రజల వైద్య ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తుందని అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ చీటూరి రాజు అన్నారు.వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన చట్ల అలెక్సుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.92,000 విలువైన రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ సర్పంచ్ చీటూరి రాజు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చీటూరి రాజు మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల సమయంలో ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చింత బాబు, వార్డు సభ్యులు బంక సందీప్, యకరా సందీప్, యువజన సభ్యులు బంక సుధీర్, సింగరపు సుధీర్, బొక్కల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం





- పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు :** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా అన్నారు.శనివారం వర్ధన్నపేట పీఏసీఎస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు.అనంతరం పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని, వారి సేవలను భావితరాలు ఎప్పటికీ మరువకూడదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ వెంకటయ్య, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిరాశగా వెనుదిరిగిన జైస్వాల్

సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో సరైన సమన్వయం లోపించడం తో ఇద్దరు భారత బ్యాటర్లు ఒకే ఎండ్‌కు (క్రీజులోకి) చేరడం, చివరకు జైస్వాల్ తన వికెట్‌ను సమర్పించుకోవడం మ్యాచ్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భారత ఇన్నింగ్స్ కొనసాగుతున్న సమయంలో శ్రీలంక స్పిన్నర్ కేశర నువాంత వేసిన ఫ్లైటెడ్ డెలివరీని కేఎల్ రాహుల్ మిడ్-ఆన్ దిశగా చక్కగా డ్రైవ్ చేశాడు. బంతిని ఆపేందుకు బౌలర్ నువాంత డైవ్ చేసినప్పటికీ బంతి అతడి చేతికి చిక్కకుండా ముందుకు వెళ్లింది. అయితే అదే సమయంలో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న యశస్వి జైస్వాల్‌ను బౌలర్ ఢీకొట్టాడు. దీంతో అదుపు తప్పిన జైస్వాల్ పిచ్‌పై కిందపడిపోయాడు. మరోవైపు, షాట్ కొట్టిన వెంటనే సింగిల్ కోసం పరుగు తీసిన కేఎల్ రాహుల్ అప్పటికే పిచ్ మధ్యలోకి చేరుకున్నాడు. నాన్-స్ట్రైకర్‌గా ఉన్న జైస్వాల్ కింద పడిపోవడం చూసి రాహుల్ ఒక్కసారిగా తన పరుగును నిలిపివేశాడు. కానీ, వెంటనే తేరుకుని పైకి లేచిన జైస్వాల్.. పరుగు పూర్తి చేయాలనే ఉద్దేశంతో ముందుకు అడుగు వేశాడు. ఆ తర్వాత వెంటనే జైస్వాల్ తన మనసు మార్చుకుని వెనక్కి తిరిగి బౌలర్ వైపు ఉన్న క్రీజులోకి వెళ్లేందుకు ప్రయత్నించాడు. అయితే జైస్వాల్ ముందుకు రావడాన్ని పరుగు పూర్తి చేయమనే సంకేతంగా భావించిన కేఎల్ రాహుల్ వేగంగా నాన్-స్ట్రైకర్ ఎండ్‌కు చేరుకున్నాడు. చివరకు ఇద్దరు బ్యాటర్లు ఒకే వైపు ఉన్న క్రీజులోకి పరుగులు తీశారు. జైస్వాల్ కంటే ముందే రాహుల్ తన బ్యాట్‌ను క్రీజులో ఉంచడంతో జైస్వాల్ క్రీజు బయటే మిగిలిపోయాడు. శ్రీలంక ఫీల్డర్ ప్రభాత్ జయసూర్య విసిరిన బంతిని అందుకున్న వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లా ప్రారంభంలో బెయిల్స్‌ను పడగొట్టలేదు. స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న కెప్టెన్ ధనంజయ డి సిల్వా వైపు చూస్తూ.. రనౌట్ చేయవచ్చా లేదా అని అడిగాడు. బ్యాటర్లు ఢీకొనడం వల్ల ఇది జరిగిందా క్రీడాస్ఫూర్తి పాటించాలా అనే సందిగ్ధత వారిలో కనిపించింది. అయితే బెయిల్స్ తొలగించడంలో ఎలాంటి ఇబ్బంది లేదని కెప్టెన్ ధనంజయ డి సిల్వా సంకేతం ఇవ్వడంతో డిక్వెల్లా వెంటనే స్టంప్స్‌ను పడగొట్టాడు. అనంతరం శ్రీలంక జట్టు రనౌట్ అప్పీల్‌ను ఉపసంహరించుకుందా లేదా అనే విషయాన్ని ఫీల్డ్ అంపైర్లు నిర్ధారించుకున్న తర్వాత జైస్వాల్‌ను రనౌట్‌గా ప్రకటించారు. దీంతో 37 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 32 పరుగులు చేసిన జైస్వాల్ నిరాశగా వెనుదిరిగాడు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం, 16 ఆగస్టు , 2026


# స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి

• ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్

ఐనవోలు, ఆగస్టు 15,తరంగాలు : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ అన్నారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఐనవోలు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

స్వాతంత్ర్య సమరయోధుల దేశభక్తి, ధైర్యం, త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయినవోలు మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిజిటల్ మీడియా ఇన్‌చార్జి రాయపురం సాంబయ్య, జిల్లా జేబీఎం అధ్యక్షులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, అయినవోలు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోలపల్లి శివశంకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి రెడ్డి, మహమ్మద్ రఫీ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గ్యాదరి భాస్కర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రావుల రవీందర్, ఉడుతగూడెం సర్పంచ్ జన్నపురెడ్డి దేవిక రెడ్డి, ములకలగూడెం సర్పంచ్ రాధికా లింగరాజు, అయినవోలు గ్రామ కాంటెస్ట్ సర్పంచ్ బొల్లపల్లి మధు, ఉప సర్పంచ్ భాస్కర్, ఒంటిమామిడిపల్లి కాంటెస్ట్ సర్పంచ్ గిరిక రాజు, అయినవోలు మండల యూత్ అధ్యక్షులు కత్తి సుధీర్ గౌడ్, సోషల్ మీడియా ప్రతినిధి కట్కూరి సునీల్, యూత్ ఉపాధ్యక్షులు కొండేటి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.





# దేశం కోసం త్యాగమూర్తులు చేసిన సేవలు,త్యాగాలు మరువలేనివి

• బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు



వర్ధన్నపేటలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు :దేశం కోసం త్యాగమూర్తులు చేసిన సేవలు,త్యాగాలు మరువలేనివని వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, జిల్లా నాయకులు కొండేటి సత్యం, బీజేవైఎం మండల అధ్యక్షుడు మహంత్, పెద్దూరు రాజు, తేజా నాయక్, దేవేందర్ రావు, మల్లెపాక అనిల్, బానోతు సంపత్, నాంపల్లి యాకయ్య, మూల రాము, సట్ల అనిల్, శ్రీధర్, గిరి, మణిదీప్, కార్తీక్, రాకేష్, దుర్గయ్య, సుంకర బాబు, పెద్దిరెడ్డి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు దేశభక్తి నినాదాలు చేస్తూ స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

• మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు** : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బీపీసీఎల్ బంక్‌తో పాటు వివేకానంద విగ్రహం వద్ద బీజేపీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు అడప రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తదితర ఎందరో మహానుభావులు చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు వారి పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశం మనకు ఏమిచ్చిందని ప్రశ్నించుకోవడం కంటే.. దేశానికి మనం ఏమి చేయగలమో ఆలోచించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత, శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు, బీజేవైఎం నాయకులు, పార్టీ పదాధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పౌరుడు దేశ భద్రత, ఐక్యతను కాపాడేందుకు కృషి చేయాలి





• వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్

వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు : దేశ భద్రత, సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తహసీల్దార్ విజయ్ సాగర్ పిలుపునిచ్చారు. వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయసాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకూన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయసాగర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల



ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ అనీఫ్, ఆర్ఐ భరత్‌రెడ్డి, జీపీఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తలకిందులుగా త్రివర్ణం"

• మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేతిలో జాతీయ జెండాకు అవమానం!"

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు** : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు ఆరూరి రమేష్ జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేయడం చర్చనీయాంశంగా మారింది. జెండా ఆవిష్కరించిన వెంటనే దాన్ని గమనించిన అక్కడ ఉన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తక్షణమే స్పందించినూ నాయకులు, వెంటనే పొరపాటును సరిచేసి, జెండాను సరిగ్గా అమర్చి తిరిగి ఎగురవేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధి జాతీయ జెండా పట్ల కనీస అవగాహన లేకుండా వ్యవహరించడంపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మువ్వన్నెల జెండాకు జరిగిన ఈ అవమానంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ప్రజాప్రతినిధి స్థాయిలో ఉన్న వ్యక్తి జాతీయ జెండా విషయంలో మరింత జాగ్రత్త



వహించాల్సి ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.